క్లుప్తంగా

గణనాథులకు పూజలు



నర్సంపేట/రాయపర్తి/సంగెం : నర్సంపేట, రాయపర్తి, సంగెం మండలాల్లో గణపతి నవ రాత్రుల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్ర వారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలకు ఉదయం నుంచే భక్తులు కుటుంబాలతో హాజరై అర్చన, ఇతర కార్యక్ర మాలు చేపట్టారు. పలు చోట్ల అన్నదానాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



పర్వతగిరి : మండలంలోని ఏపీతండాలో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉండడంతో ఎమ్మెల్యే నాగ రాజు దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి 17 విద్యుత్ స్తంభాలతోపాటు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడీఈ తిరుపతి నాయక్, లైన్‌మెన్ రవి, హెల్పర్ రమేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాలోతు రవి, బూత్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు కిషన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వీరన్న, హట్యా నాయక్, చాంప్లా నాయక్, వెంకన్న, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా భాస్కర్



నర్సంపేట : కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటకు చెందిన భూక్య భాస్కర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో భాస్కర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ అమీరుద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

టఫ్ మైనార్టీ విభాగం సభ్యుడిగా..



సంగెం : మండలంలోని పల్లారుగూడకు చెందిన మైనొద్దీన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ విభాగం సభ్యుడిగా నియమితులయ్యారు. ఉమ్మడి జిల్లా చైర్మన్ రజనీకాంత్, అధికార ప్రతినిధి చల్లా వెంకటేశ్వర్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, ఫోరం బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : సెప్టెంబర్ 1న తలపెట్టిన పాత పెన్షన్ పోరాట సాధన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను నర్సంపేట టీఎన్‌జీఓ అధ్యక్షుడు కడారి సురేశ్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేయాలని చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హర్షవర్దన్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వంశీ, నర్సంపేట వైస్ ప్రెసిడెంట్ సూర్యతేజ, పంచాయతీ కార్యదర్శులు భూక్య సాయిరాం, వాసం శ్రీధర్, అనిల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

పర్వతగిరి : మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో (బాలికల)లో ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.అపర్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నేడు (శనివారం) ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు దరఖాస్తు అందజేయాలని సూచించారు. మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. మండలానికి చెందిన, పదో తరగతి పూర్తి చేసుకున్న పేద విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పల్లెల్లో వరుస దొంగతనాలు

- సోలార్ దీపాల బ్యాటరీలే టార్గెట్

నర్సంపేట రూరల్ : నానాటికీ పల్లెల్లో దొంగతనాలు పెరిగిపోతున్నాయి. సోలార్ దీపాల బ్యాటరీలే టార్గెట్‌గా ఆగంతకులు అర్ధరాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్నారు. మండలంలోని ఆరు గ్రామాల్లో ఇప్పటివరకు సుమారు 10 సోలార్ స్తంభాల నుంచి దాదాపు 20 బ్యాటరీలు అపహరణకు గురయ్యాయి. పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా అడ్డుకట్ట పడని దుస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నర్సంపేట మండలంలో 27 గ్రామ పంచాయతీలు ఉండగా ఇటీవల 8 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనమయ్యాయి. మండల ప్రజాపరిషత్ పరిధిలో ప్రస్తుతం 19 గ్రామాలున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో అత్యధిక విద్యుత్ దీపాలు కరెంట్‌తో నడుస్తున్నాయి. ఎంపీ నిధులతో సోలార్ విద్యుత్ దీపాలను ముఖ్య కూడళ్లలో నాలుగు ఎల్ ఈడీ లైట్లను అమర్చి దానిపై సోలార్ ప్యానల్ పెట్టి విద్యుత్ స్తంభానికి బ్యాక్స్ ఏర్పాటు చేసి అందులో బ్యాటరీలు పెట్టి ఆ బాక్స్‌కు తాళం వేసి ఉంచడం పరిపాటి. కాగా ఆగంతకులు బ్యాటరీల చోరీలకు తెగబడుతున్నారు. ఈనెల 12న చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, రాజేశ్వర్‌రావుపల్లి, భాంజీపేట గ్రామాల్లోని ప్రధాన జంక్షన్లలోని సోలార్ విద్యుత్ స్తంభం ఉన్న బ్యాటరీలను తస్కరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు



బ్యాటరీలు అపహరణకు గురైన బాక్స్ (ఫైల్)

లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తాం



మండలంలోని ఆరు గ్రామాల్లో రెండు సార్లు సోలార్ విద్యుత్ దీపాల బ్యాటరీల చోరీలు చోటు చేసుకోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో సమాచారం సేకరిస్తాం. మండల పరిషత్ ఆధ్వర్యంలో మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

– శ్రీనివాసరావు, ఎంపీడీఓ

నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా ఈనెల 26న అర్ధరాత్రి సమయంలో నర్సంపేట–మల్లంపల్లి జాతీయ రహదారిపై ఉన్న ఇటుకాలపల్లిలోని నాలుగు సోలార్ విద్యుత్ స్తంభాల్లోని, ఆకులతండాలోని రెండు సోలార్ విద్యుత్ స్తంభాల్లోని బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. వీటి



బ్యాటరీలు చోరీ అయిన స్తంభం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విలువ సుమారు రూ.1.60 లక్షలు ఉంటుందని తెలుస్తోంది. పోలీసులు విచారణ చేపట్టి దొంగతనాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

‘స్థానిక’ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శ్రేణులకు సూచించారు. మండలంలోని ఊకల్‌లో పార్టీ గ్రామ కమిటీల ఇన్‌చార్జ్‌లతో శుక్రవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. లిస్టును క్షుణ్ణంగా పరిశీలిస్తూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన ఉపేందర్ రెడ్డి, దామరశెట్టి యాకయ్య, బండపెల్లి యాకయ్య, దీకొండ నరహరి, అడ్లూరి సత్యనారాయణ, భూక్య వెంకన్న, భూక్య రాజు, భూక్య రమేశ్ బీఆర్ఎస్‌లో



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

చేరగా వారికి దయాకర్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్, నాయకులు నాగపురి రాంబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో విద్యార్థి దశ కీలకం

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి

సంగెం : జీవితంలో విద్యార్థి దశ కీలకమని గవిచర్ల పీఎంశ్రీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని ఆ స్కూల్‌లో పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో గంజాయి, గుట్కా, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, తదితరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరుకునే దిశగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగాలని చెప్పారు. వ్యసనాలు జీవితాన్ని



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి

దెబ్బతీస్తాయని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, తదితరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి బండారి శంకర్, జాగృతి బృందం ఇన్‌చార్జ్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేశ్

నర్సంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ తెలిపారు. పట్టణంలో బైరబోయిన నర్సయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంతోపాటు మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాటకు శ్రీకారం చుడతామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. మతోన్మాదంతో ప్రజల్లో చిచ్చు పెడుతోందన్నారు. విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని ధ్వజమెత్తారు. కేం



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

ద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను ఉద్యమాలకు సన్నద్ధం చేస్తామన్నారు. తొలుత వామపక్ష నేత సురవరం సుధాకర్‌రెడ్డి, ఎంసీపీఐ(యూ) కేరళ నాయకుడు నారాయణన్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, నాయకులు కొెట్టె సదానందం, కర్నె సాంబయ్య, గుర్రం రవి, గణిపాక బిందు, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

15 శాతం కేటాయింపు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్

- బీసీ హక్కుల సాధన సమితి

నల్లబెల్లి : సెప్టెంబర్‌లో జరగనున్న మద్యం షాపుల టెండర్లలో గౌడ కులస్తులకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీకి భిన్నంగా కేవలం 15 శాతం కేటాయించడం సరికాదని బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి చీకటి ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 25 శాతం కేటాయిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే గౌడ కులస్తులకు 25 శాతం వైన్ షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కోకన్వీనర్లు సామల దేవేందర్, కస్తూరి రవీందర్, కొలగాని రామారావు, పప్పు రేణుకుమార్, నరేశ్, వైనాల వీరస్వామి, ముత్యాల రవి, కడియాల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారికి అభినందన



నర్సంపేట : నర్సంపేట ఆర్టీసీ డిపో సహాయ మేనేజర్ కె.రాజశేఖర్‌ను బీసీ సంక్షేమ సంఘం డిపో కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అభినందించారు. కె.రాజశేఖర్ ఇటీవల బదిలీపై డిపోకు వచ్చి బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు రాజశేఖర్‌కు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, ఏడీసీ మంచిగ మల్లికార్జున్, సముద్రాల రవీందర్, బొడిగె రాజు, ఆకుల వనిత, శ్రీరామోజు రవీంద్రచారి, బూర ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



వీరన్న (ఫైల్)

నెక్కొండ : మండలంలోని మహబూబాబాద్‌నాయక్ తండాకు చెందిన మాలోతు వీరన్న (46) శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై మహేందర్, తండావాసుల కథనం ప్రకారం.. వీరన్న కొంత ప్రకారం.. వీరన్న కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతుండగా మూడేళ్ల క్రితం కాలు విరిగడంతో వైద్యులు రాడ్స్ వేశారు. తరచూ అనారోగ్యానికి గురౌతుండడంతో జీవితంపై విరక్తి చెందిన వీరన్న వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు ఆయన్ను నర్సంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. మృతుడికి భార్య ప్రమీల, ఇద్దరు పిల్లలున్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

నర్సంపేట : నేటి రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న కోరారు. చెన్నారావుపేటలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా తలపెట్టినట్లు తెలిపారు. రైతులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నివాళి

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామానికి చెందిన నాంపల్లి చిన్న నర్సయ్య శుక్రవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాదావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మారి, నాయకులు భిక్షం, జరుపుల ప్రవీణ్, మెండె విజేందర్, అంబాల రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బియ్యం, సరుకులు అందిస్తున్న నాయకులు

రాయపర్తి : మండలంలోని కొండూరుకు చెందిన పెండ్లి లావణ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి బియ్యం, ఆయిల్ క్యాన్, కొంత నగదు సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, యాసుఫ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



నర్సంపేట రూరల్ : గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్/రాయపర్తి : తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో, రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మా హైస్కూళ్లలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటాలకు బాలాజీ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ రియాజుద్దీన్, శ్రీ మహాత్మా స్కూల్ హెచ్‌ఎం సరికొండ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు పద్య, కావ్యరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు రమేశ్, రవీందర్, గణేశ్, భాగ్యలక్ష్మి, నరేశ్, విశాల, రంజిత్, విజయ రాణి, రవీందర్‌రెడ్డి, భవానీచంద్, అరుణ, గౌతమి, శైనిక, సంజన, మాధవి, రజిత, లావణ్య, స్మిజ, సుమలత, అనిత, కిరణ్, దయాకర్, పండరీనాథ్, రవీందర్, మహేందర్, జీవన్, కపిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని కొనసాగించాలి

నర్సంపేట/నర్సంపేట రూరల్/నెక్కొండ/ఖానాపురం/గీసుకొండ : హాకీ దిగ్గజంగా గుర్తింపు పొందిన ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని కొనసాగించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆయన జయంతిని పురస్కరించుకుని నర్సంపేట, నెక్కొండ, ఖానాపురం, గీసుకొండ మండలాల్లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేటలోని అక్షర ద స్కూల్, బిట్స్‌లో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం తేజావత్ జయ, ఎస్‌జీఎఫ్ఐ జోనల్ కార్యదర్శి వీరగోని స్వప్న, నెక్కొండ ఆర్‌డీఎఫ్ ప్రిన్సిపాల్ చేరాలు, ఖానాపురం ఎస్సై రఘుపతి మాట్లాడారు.



గీసుకొండ : పీఈటీని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. గీసుకొండ మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లపెల్లి రాజన్నను శాలువాలతో సన్మానించారు.

బాలికల్లో చైతన్యమే ‘స్నేహ’ ధ్యేయం

- ఎస్సై రఘుపతి, ఎంపీడీఓ సునీల్‌కుమార్

ఖానాపురం : బాలికలను చైతన్యవంతం చేసే ధ్యేయంతో ప్రభుత్వం 15 నుంచి 18 ఏళ్ల వరకు వయస్సున్న బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయిస్తోందని ఎస్సై రఘుపతి, ఎంపీడీఓ సునీల్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్థాయి నుంచి సమూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. బాలికల ఆరోగ్యం, విద్య, బాల్యవివాహాల నివారణ, తదితర అంశా



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై రఘుపతి

లపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాలికల సంక్షేమం, ఉన్నతికి సమాజంలోని అన్ని వర్గాలూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏపీఎం రమాదేవి, సిబ్బంది సంధ్యారాణి, శ్రీను, స్వరూప, సునీత, హంసా రాణి, నాగమణి, సుజాత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి

- ఎంఈఓ బైరి సరళ

నర్సంపేట : విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని చెన్నారావుపేట ఎంఈఓ బైరి సరళ కోరారు. ఆ మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొని చిత్రలేఖనం, ముకాభినయం, జానపద నృత్యం, వాయిద్య కళలు, గానం, స్కిట్, 2డీడి, 3డి పెయింటింగ్ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చారు. అనంతరం ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ సరళ మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతోపాటు సంస్కృతి,



సమావేశంలో మాట్లాడుతున్న సరళ

సంప్రదాయాలను కాపాడటానికి ఉత్సవాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్‌ఎం తేజావత్ జయ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, నల్లతీగల యాకయ్య, లెంకాలపల్లి మొగిలి, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న హరీశ్‌రెడ్డి, తదితరులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌రెడ్డి

నర్సంపేట : ప్రజలకు రవాణా, ఇతర సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌రెడ్డి తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని లింగగిరి, సూరిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ నూతన బస్సు సర్వీసును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేశ్‌తో కలిసి హరీశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన రవాణా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించడంలోనూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. ఆర్టీసీ బస్సును ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, చెన్నారావుపేట మండల మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.